# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 333 పేజీలు - 6 బుధవారం 23 అక్టోబర్ 2024


### ఫీజు బకాయిలు చెల్లించాలి: ఆర్ కృష్ణయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకుంటే తెలంగాణలో మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. 16 లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులను రూ.5,500 నుంచి రూ.20 వేల వరకు పెంచాలని బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బర్కత్‌పుర సర్కిల్‌లో మంగళవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలేజీ విద్యార్థులకు రూ.4 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ప్రైవేటు యూనివర్సిటీలో అమలు చేయాలని సూచించారు. డే-స్కాలర్‌షిప్పులను ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కోర్సులకు రూ.20 వేలు పెంచాలని కోరారు. ర్యాలీలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, నీలం వెంకటేశ్, సుధాకర్, వీరన్న, ఉదయ్, రాజ్ కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

### సియోల్‌లో కొనసాగుతున్న

## మంత్రుల పర్యటన

**హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక






**తొలి అక్షరం/తిరువనంతపురం,అక్టోబర్ 22:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు వివరాలు 2లో

# బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై వివరాలు 2లో



## శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22:** రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నా రు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటం తోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.



## ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు గ్రూప్-3, గ్రూప్-2 వాయిదా వేయండి..

- సీఎం రేవంత్‌కు ఎస్సీ విద్యార్థుల లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను వాయిదా వేసి న్యాయం చేయాలని ఎస్సీ సామాజిక విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ వర్గీకరణ తక్షణమే అమలు చేస్తామని.. త్వరలో జరుగబోయే పరీక్షల్లోనూ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలులో న్యాయపరమైన చిక్కులు రాకుండా వివరాలు 2లో

## బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన


2లో

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి


2లో

## జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

- జీవన్‌తో మాట్లాడానన్న పిసిసి చీఫ్ మహేశ్ కుమార్



2లో

## ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు గ్రూప్-3, గ్రూప్-2 వాయిదా వేయండి..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం 12/10/2024 రోజున జస్టిస్ షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జీవో జారీ చేసిందన్నారు. ఈ క్రమంలో దాదాపు ఎన్నో ఏళ్ల నుంచి వర్గీకరణ ఫలాలకు దూరంగా వివక్షకు గురవుతున్న ఎస్సీ సామాజిక ఉపకులాలకు గొప్ప అవకాశం వర్గీకరణ అని తెలిపారు. వర్గీకరణ అమలులోకి వచ్చిన తర్వాతే రాబోయే గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని.. ఎస్సీ సామాజిక వర్గ ఉపకులాలకు రిజర్వేషన్లు దక్కేలా చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోయే నోటిఫికేషన్‌లో ఇంత పెద్ద మొత్తంలో ఖాళీల సంఖ్య ఉండకపోవచ్చని.. వర్గీకరణ అమలు జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని.. అదనంగా పోస్టులు కలిసి మిగతా సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు. ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

## కాళేశ్వరంపై నేటి నుంచి క్రాస్ ఎగ్జామినేషన్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా విచారణ జరగనుంది.

## ప్రజావాణికి మొత్తం 518 దరఖాస్తులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 72, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 55, సాంఘిక సంక్షేమం శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 1, ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## తొమ్మిదో అంతస్తు నుంచి దూకి సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22:** రామంతపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. రామంతపూర్ లోని సీఎస్ టెక్నాలజీ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నపాటి హరిత (24) తొమ్మిదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తుకారం గేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ కు చెందిన పినపాటి రమేష్ (64) కు ఇద్దరు కూతుళ్లు. ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి అయింది. చిన్న కూతురు హరిత క్లైంట్ సర్వీస్ సొల్యూషన్స్ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. అక్టోబర్ 21న యథావిధిగా సాయంత్రం ఐదు గంటలకి డ్యూటీకి వెళ్లి అక్టోబర్ 22 న ఉదయం నాలుగు గంటలకు రావాల్సి ఉండగా రాలేదు.. రాత్రి 2 గంటలకు హరిత టీం లీడర్ నుంచి తండ్రి రమేష్ కి కాల్ చేసి ఈ విషయం చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లె దవఖానా సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన డాక్టర్. జి మురళీధర్




**తొలి అక్షరం/మహబూబాబాద్,అక్టోబర్22:** మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పల్లె దవఖానా, సమీక్షా సమావేశము డాక్టర్. జి మురళీధర్ డిఎంహెచ్ అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవ అవగాహన కార్యక్రమం లో భాగం గా పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల నియంత్రణలో గత మూడు నెలలుగా పాటు ఇంటింటి సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించగలిగామని అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అందుకోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భముగా డిఎంహెచ్ఓ. డాక్టర్. మురళీధర్ అన్ని కార్యక్రమాలు సమీక్షించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది బాద్యతతో పని చేయాలని, నిబద్ధత, సమయపాలన పాటించాలని ప్రణాళిక బద్దం గా పని చేయాలని సూచించారు. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 100 శాతం గర్భిణీ లను 12 వారాలలోపే గుర్తించి నమోదు చేయాలని, అనిమియా ను త్వరితగతిన గుర్తించి పూర్తి స్థాయి చికిత్స ను అందచేయాలని, 102 వాహనములను ఉపయోగించుకొవాలని, వైద్య అధికారులు బర్త్ ప్లానింగ్ చేసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మాత్రమే పంపించాలని, 100 శాతం ఆసుపత్రి ప్రసవాలు చేయాలని, సాధారణ ప్రసవాలను పెంచుతూ సి-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. పుట్టుక తో వచ్చే రుగ్మతలు గుర్తించి చికిత్స అంద చేయాలని వయస్సు, ఎత్తు కు తగిన బరువు లేని వారిని గుర్తించి చికిత్స ను అంద చేయాలని, ఆర్‌బిఎస్‌కే బృందాల ద్వారా స్క్రినింగ్ నిర్వహించి అవసరమైన వారిని పిహెచ్‌సి వైద్యాధికారులు పరీక్షించాలని అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్‌సిడి వ్యాధుల స్క్రినింగ్ లో భాగముగా డయబెటిస్, హైపర్ టెన్షన్ రోగులకి ప్రతి నెల ఉచితంగా మందులు అందచేయాలని ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని, పల్లె దవఖానా వైద్యాధికారులు పిహెచ్‌సి వైద్యాధికారులతో సమన్వయంతో పని చేయాలని, ఓపి తరువాత వైద్యాధికారులు ఉప కేంద్రాలలో పని తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతి రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని, ఈ ఔషధి పోర్టల్లో మందుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. టెలీ కన్సల్టేషన్, ఈ - సంజవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలన్నారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, డీపీఎంవోలు రవీందర్ రావు వనకర్ సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, శ్రీరామ్ ఎన్ హెచ్ ఎం డి పీ ఓ రుక్ముద్దీన్, ప్రాథమికఆరోగ్య కేంద్ర, వైద్య అధికారులు డాక్టరు జ్వలిత, డాక్టర్ రవి, చైతన్య, ప్రియాంక, నందనదేవి, శారద, మీరాజ్ ,పల్లె దవఖానా వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

(మొదటి పేజీ తరువాయి)

ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతున్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితవుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హ యాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**తొలి అక్షరం/అమరావతి/హైదరాబాద్,అక్టోబర్ 22:** ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది.



అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

- జీవన్‌తో మాట్లాడానన్న పిసిసి చీఫ్ మహేశ్ కుమార్




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 22 :** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణమని, అత్యంత విషాదకరమని హత్యపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సొంత అనుచరుడు హత్యకు గురి కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మనస్థాపానికి గురి అయ్యారు.. జీవన్ రెడ్డి బాధలో ఉండి అలా మాట్లాడారని తెలిపారు. తాను జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడనని.. పోలీసులతో మాట్లాడినట్లు చెప్పారు. హత్య చేసిన నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు.. హత్యపై విచారణ చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని పోలీసులకు చెప్పానన్నారు. సీనియర్ మంత్రిగా శ్రీధర్ బాబు జీవన్ రెడ్డి విషయాన్ని చూసుకుంటారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్ కార్యకర్త మార గంగారెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. అంత్యక్రియల కోసం గంగారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ క్రమంలో.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాబితాపూర్‌కు వచ్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం గంగారెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. సంతోశ్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు.. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ఈ క్రమంలో.. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని, ఆయన బాధలో ఉండి అలా తన ఆవేదన వ్యక్తం చేశారన్నారు.

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 22:** ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# లీగల్ సెల్ అడ్వైజర్గా వద్దిరాజు స్వర్ణలతకు నియామక పత్రం ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

**● సామాజిక సేవ కోసం నిరంతరం శ్రమిస్తాను**

**హై కోర్ట్ అడ్వకేటు వద్దిరాజు స్వర్ణలత**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్22:** మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, వద్దిరాజు రవిచంద్ర బంధువుల్లో ఒక్కరు హై కోర్ట్ అడ్వకేటు లీగల్ సెల్ అడ్వైజర్గా నేషనల్ హ్యూమన్ రైట్స్ లోకి ఈరోజు వారికి నియామక పత్రం అందజేసిన అ ఆర్గనైజషన్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు, వారు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న స్త్రీలపై హత్యలు, అరాచ్ మేట్స్, సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య కరమైన వార్తలు, ఎడ్యుకేషన్ పరంగా, ఫ్యామిలీ పరంగా, అనేక సమస్యలపై వారు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు అంతేకాకుండా వారు ఉమెన్ వారియర్స్ ప్రెసిడెంట్ గా, అంబేద్కర్ సేన రాష్ట్ర కోకన్వీనర్ గా బహుజనులకు వారికి సేవలందించడం విశేషమని అన్నారు,కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాసు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కందికొండ గిరిజారని, తెలంగాణ స్టేట్ ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, రాష్ట్ర కమిటీ మెంబర్ దేశ గాని అశోక్ గౌడ్ తుంగతుర్తి నియోజకవర్గ కమిటీ సభ్యులు కొమ్ము జయరాజు, సలీం,భరత్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డిస్టిక్ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన సెయింట్ థెరిస్సా విద్యార్థిని, విద్యార్థులు




**తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ తెరీస్సా హై స్కూల్ నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జల్లీ లో నిర్వహించిన గేమ్స్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో గర్ల్స్ ఖో -ఖో లో ఎస్ రచన, నైన్త్ క్లాస్, 17 సంవత్సరాల ఖోఖో మరియు కబడ్డీ విభాగంలో కే,విమల్,ఎన్ సిద్ధు, అదేవిధంగా 14 సంవత్సరం విభాగంలో ఖోఖో లో బి,వివేక్, ఏ, చరణ్ తేజ్, అదేవిధంగా 14 సంవత్సరాల విభాగం వాలీబాల్ లో డి,చంద్రశేఖర్ సెయింట్ థెరిస్సా హై స్కూల్ నుండి డిస్టిక్ లెవెల్ లో సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ చల్లా మమత రెడ్డి - చల్లా యాకుబ్ రెడ్డి లు మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు, విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ విద్యా విధానంలో మూర్తిమత్వాన్ని పెంపొందించే విద్య సంస్థగా మండల కేంద్రంలో అత్యద్భుతంగా విద్యా విధానాన్ని కొనసాగిస్తున్న ఏకైక విద్యా సంస్థగా విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా విద్యా, విషయంలోనూ, గేమ్స్ మరియు కల్చరల్ ఆక్టివిటీస్ లో ప్రతిభను కనబరచడం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ చల్లా యాకూబ్ రెడ్డి పి ఈ టి రఘు మరియు విద్యార్థులను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎం రమేష్,కే సుధాకర్, ఎం దేవేందర్, యు శ్రీకాంత్, నందు,లావణ్య,మరియు పి టి రఘు లు పాల్గొనడం జరిగింది.

# బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు

**● పలువురి నుండి సర్వత్ర హర్షం వ్యక్తం.!!**







**తొలి అక్షరం/తిరుమలయపాలెం, అక్టోబర్ 22:** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరి ఉపాధ్యాయులకు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్బంగా రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది.హైదారాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిన్న రాత్రి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మెన్ డాక్టర్ కమల మనోహర్, స్కై లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ స్వామి ల చేతులమీదుగా ఇద్దరు ఉపాధ్యాయులుఅవార్డును అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరు విద్యార్థులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా సిద్ధం చేశారు. పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులలో నైపుణ్యాలు విలువలను సామర్థ్యాలను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు.గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్‌లాంటి నిస్వార్థ సేవకులకు రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. వారికి మరెన్నో అవార్డులు కూడా రావాలని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు, మిత్రులు ఆకాంక్షిస్తున్నారు.

# నెక్కొండలో మల్టీపర్పస్ వర్కర్స్‌కు పూర్తయిన శిక్షణ కార్యక్రమం



**తొలి అక్షరం/నెక్కొండ ,అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండలంలోని ప్రతి గ్రామానికీ ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ కి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య, మరియు నీటి వసతులను ప్రతి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ శిక్షణ కార్యక్రమం మండలం లో గత నాలుగు రోజులుగా జరిగింది, గ్రామ మంచినీటి సహాయకులు మోటార్ తదితర బాధ్యతమైన పనులను గత నాలుగు రోజులుగా ఎం పీ డీ వో కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో మిషన్ భగీరథ మోటార్ రిపేరు పైన శిక్షణ పూర్తి కావడంతో సర్టిఫికెట్లు అందజేస్తున్న నెక్కొండ ఎంపీడీవో సునీల్ కుమార్,మిషన్ భగీరథ డి,ఇ, అజహర్ సయ్యద్ ఎం,రాజేష్, ఐ, వంశీ మరియు గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ భూక్యా నరేష్, వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, పిట్టల రాజ్ కుమార్,మోహన్, యకాచారి మరియు తదితరులు మిషన్ భగీరథ హెల్పర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...

**● గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద..**

**● ఆరోగ్య శ్రీ లో వర్తించని ఆపరేషన్..**

**● మధ్య తరగతి కుటుంబం నానా అవస్థలు.**









**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 22:** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన బోంపెల్లి వేణుగోపాల్ రావు హైదరాబాద్ లోని ప్రైవేట్ జాబ్ చేస్తు చాలి చాలని జీతంతో తన భార్యను పోషించుకుంటు అద్దేఇంట్లో ఉంటు జీవితం కోనసాగిస్తున్న తరుణంలో విధి ఆడే వింత నాటకంలో ఒక్కసారిగా వారి కుటుంబాన్ని గుండేపోటు అనే మహమ్మారి కభలించింది.. ఒకవైపు చాలిచాలని జీతం స్వగ్రామంలో పోలంకాని కనీసం ఉండటానికి ఇల్లుకుడా లేని పరిస్థితి..గుండెలో ముదు బ్లాకులు ఉన్నాయని బెలున్స్ ద్వారా ఆపరేషాన్ చేయిస్తేనే బ్రతుకుతాడని ఆరోగ్య శ్రీ లో వర్తించదని ఐదు లక్షలు రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పగా స్థానిక కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు తిసుకువెళ్ళగా రెండున్నర లక్షల రూపాయలు సియంఆర్ ఎఫ్ ఎల్వోసి ద్వార ఇప్పించంగా ఇంకా రెండున్నర లక్షల రూపాయలు లేక ఆపరేషన్ చేయించుకోలేదని దాతలు ముందుకు వచ్చి తనకు ఆర్థిక సహాయం చేయాలని బాదితుడు వేణుగోపాల్ రావు అతని భార్య వెడుకుంటున్నారు.దయచేసి చేసి ఆర్థిక సహాయం చేయదలచిన వారు బాదితుడి ఫోన్ పే గోగుల్ పే గాని ఫోన్ నెంబర్ 9491176210 లేదా బ్యాంకు అకౌంట్ నెంబర్ కెనరా బ్యాంకు అకౌంట్ నెంబరు 110126379345 IFSC NO:CNRB0013607 చేయమని వేడుకుంటున్నారు.

# కోమటిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయిలో టీచర్ ఎక్సలెన్సీ అవార్డు

**● కోమటిపల్లి ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్**




**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 22:** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు స్కైలైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు ప్రతి ఏటా రాష్ట్ర స్థాయిలో ప్రధానం చేసే టీచర్ ఎక్సలెన్సీ అవార్డు-2024 కు ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ ఎంపికయ్యారు . హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ కేతావత్ సోమ్లాల్, సైంటిస్ట్ తన్నీరు నిరంజన్, పారిశ్రామికవేత్త డా. మైనేష్ జిందాల్,డా. జ్యోత్స్న రావు, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు పట్నం కమలా మనోహర్ మరియు స్కైలైఫ్ ఫౌండేషన్ చైర్మన్ పసుపులేటి నరేంద్ర స్వామి చేతుల మీదుగా అవార్డు స్వీకరించి ,సన్మానపత్రంతో పాటు శాలువాతో సత్కరించారు. కోమటిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ గారికి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయ బృందం,పాఠశాల ఏఏపిసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, మాజీ సర్పంచులు నీలం యాకయ్య,రావుల మల్లేషం,పాఠశాల విద్యాకమిటీ పూర్వ వైస్ చైర్మన్ అల్లి వెంకన్న , గ్రామస్తులు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నరేందర్ గారికి అభినందనలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి: బిఎస్పి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 22:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు గార్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, బీసీలకు మరియు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఈ సందర్భంగా జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వలన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది.కావున ప్రభుత్వం వెంటనే ఈ జి.ఓ.ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి మరియు పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్, జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్ గారు,తిరుమలయపాలెం ముఖ్య నాయకులు పల్లెల రాజేంద్రప్రసాద్, నల్లగట్టు శంకర్, కొండ్రు రమేష్ కూసుమంచి మండల అధ్యక్షుడు సాయి చరణ్,అసెంబ్లీ నాయకులు బచ్చలకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**తొలిఅక్షరం/నర్సంపేట, అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని ఐటిఐ కాలేజి వద్ద మంగళవారం పోలీసులు గంజాయి పట్టుకున్నారు.పక్కా సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు భద్రాచలం నుండి వరంగల్ కు సుమారు 8 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. భద్రాచలం దుమ్ముగూడెం కు చెందిన కృష్ణ,నాగేశ్వర్ రావు లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరిన్ని వివరాలు విచారణ తరువాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.



# సాంఘిక సంక్షేమ గురుకులంలో కంటి పరీక్షలు..



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 22:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకులంలో ఆర్బిఎస్కె ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. 6 నుంచి 10వ, తరగతి విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ జయశ్రీ సమక్షంలో ఆప్టో మెట్రిక్ రాజకుమార్‌నేత్ర చూపు పరీక్షలు చేశారు.సమస్యలు ఉన్న వారికి కళ్లద్దాలు అందజేసి,ఆపరేషన్ అవసరం అయిన వారిని జిల్లా జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేసారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. జయశ్రీ , వైస్.ప్రిన్సిపల్ ఆర్.ఆశ, టీచర్స్ ప్రసాద్,కవిత స్టాఫ్ నర్స్ ఎం.ప్రణిత, వైద్య అధికారులు, ఆర్.బి.ఎస్.కే వైద్యులుబి డా.కే.శివరాం,బి.ఫార్మాసిస్ట్ఎం.సునీల్, ఏ.ఎన్.ఎం లు కే.సుమలత,హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను, 5డి. ఏలను వెంటనే విడుదల చేయాలి




**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 22:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రమ శాఖ పిలుపుమేరకు మనకు రావాల్సిన 5 డి ఏ లను పిఆర్సి మరియు పెండింగ్ బిల్లులను తక్షణ పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష లో భాగంగా మొదటి దశ ఉద్యమం పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకేసముద్రం (స్టే ) నందు టిపియూఎస్, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు వోమ సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు , మరియు ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ , కుమారస్వామి , సత్యనారాయణ , సదయ్య, చిలుక నాగయ్య , కొమ్ము రాజేందర్ , సామల రమేష్ లు ,పాల్గొన్నారు.

# జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

**- మహబూబాబాద్ జిల్లా(మానువల్ రెయింగ్వేజస్) వర్షపాతం (ఎంఎం)**

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్22:

1.కొత్తగూడ : 0.0

2.గంగారాం : 1.6

3.బయ్యారం : 0.0

4.గార్ల : 0.0

5.డోర్నకల్ : 0.0

6.కురావి : 0.0

7.మహబూబాబాద్ : 0.0

8.గూడూరు : 17.2

9.కేశముద్రం : 0.6

10.నెల్లికుదుర్ : 0.0

11.నరసింహులపేట : 0.0

12.చిన్నగూడూరు : 0.0

13.మరిపెడ : 58.2

14.దంతలపల్లి : 0.0

15.తొర్రూరు : 0.0

16.పెద్దవంగర : 0.6

మొత్తం : 78.2 ఎంఎంఎస్

జిల్లా వ్యాప్తంగా : 4.9 ఎంఎంఎస్



# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.....

● తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్.... ● సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్.....



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 22:** తొర్రూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు సంయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల నందు నీ పర్మనెంట్ చేసి అర్హులైన వారందరిని ప్రమోషన్లు ఇచ్చే విధంగా. మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు నిర్ణయించాలని చనిపోయిన వ్యక్తి ప్లేసులో వాళ్ల భార్యకు గాని కొడుకులకు గాని కూతుర్లకు గాని అదే ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60%ఁ% 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్లకు ఆదేశించాలని తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎమ్ఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య. యాకన్న. వెంకట్రాం నరసయ్య. సోమన్న. శంకర్. వెంకన్న. రాజశేఖర్. శ్యామ్ బిక్షపతి. నరసమ్మ. చంద్రమ్మ. సుగుణమ్మ. రాములమ్మ. నాగలక్ష్మి. మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైంది

● తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వంలో అంత అవినీతి ● తెలంగాణ గత ప్రభుత్వం డోర్నకల్‌లో ఎంత అభివృద్ధి జరిగింది ప్రజలే గమనిస్తారు ● తెలంగాణ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 22:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా దోపిడీకి గురైందని మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం నిలువునా దోచేసిందని కామెంట్ చేశారు. రాజకీయాల్లో వచ్చిన నాటి నుంచి కేసీఆర్ ఆస్తులను ప్రజల ముందుకు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ , బీజేపీలకు తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ లేదని.. ఆ రెండు పార్టీలు కేవలం ప్రేమ ఉన్నట్లుగా నటిస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల తరఫున పోరాటం చేయాల్సిన వారు నేడు రాష్ట్రంలో అధికారం కోసం పోటీ పడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓటమి పాలైన నాటి నుంచి ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కేవలం ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో కనుమరుగవ్వడం ఖాయమని సతీష్ గౌడ్ జోస్యం చెప్పారు.

# గాయకుడు "సోమయ్య"ఇక లేరు..!!

● అయన సేవలు చిరస్మరణీయం ● సోమయ్య మరణ వార్త తో బొడ్లాడ, బి కె పల్లి,శ్రీరామగిరి గ్రామాల్లో విషాద ఛాయలు.. ● మంచిగాయకుని కోల్పోయాం.. ప్రముఖ కళాకారుడు డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 22:** సింగర్ సోమయ్య ఇక లేరనే మరణ వార్త తో బొడ్లాడ, బ్రాహ్మణకొ త్తపల్లి,శ్రీరామగిరి గ్రామాలలో విషాఛాయలు అలముకు న్నాయి.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బోడ్లాడ గ్రామానికి చెందిన రాపాక సోమయ్య విద్యుత్ శాఖ లో వివిధ హోదాల్లో40 సంవత్సరాలపాటు సేవలు అందించారు.సోమయ్య ఇటీవల అనారోగ్యానికి గురియై మృతి చెందగా స్వగ్రామంలో అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.ఆయనమరణ వార్త విన్న స్నేహితులు బంధువులు జీర్ణించుకోలేక పోయారు.విలేజ్ హెల్పర్ గా బ్రాహ్మణ కొత్తపల్లి లో సుదీర్ఘ కాలంగా కాంట్రాక్టు వర్కర్ గా పనిచేసి ప్రజలమన్నలను పొందారు.అనంతరంజూనియర్ లైన్ మేన్ గా పదోన్నతిపై కొమురవెల్లి లో కొంత కాలంగా పనిచేసినంతరం స్వంత మండలంలోని శ్రీరామగిరిలో లైన్ మేన్ గా సుదీర్ఘ కాలంగా విద్యుత్ సేవలు అందించారు. విద్యుత్తు విభాగంలో పనిచేస్తున్నే,శ్రీరామగిరి వివేకానంద సాంస్కృతిక సమితి కార్యవర్గ సభ్యులు గా తన సేవలు అందించారు. సమితి నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సోమయ్య జానపద,భక్తి పాటలతో తనగానంతో కళనైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు పొందేవారు.గాయకుడు సోమయ్య మరణ వార్తతోఅ గ్రామానికి ఉన్న సోమయ్య అనుబంధాన్నిగుర్తుచేస్తుకళాకారులు ప్రజలు సేవలను నెమరువేసుకొని శోక సముద్రంలో మునిగిపోయారు. విద్యుత్ శాఖలో తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో కేసముద్రం,నెల్లికుదురు తొర్రూరు మండలల పరిధిలో లైన్ మేన్ గా సేవలు అందించి అప్రాంత రైతుల అధికారులు మన్నలను పొందారు.శాఖాపరంగా,గ్రామంలోజరిగే ప్రతి సాంస్కృతిక కార్యక్రమంలో సింగర్ సోమయ్య భక్తి గీతంతోనే కార్యక్రమం ప్రారంభించేవారు.విద్యుత్తుశాఖ లో సుదీర్ఘ కాలంగా సేవల్ని అందించి 2017 లో కేసముద్రంలో రిటైర్మెంట్ పొందారు.సోమయ్య వృత్తి నిబద్ధత,క్రమశిక్షణ,పట్టుదల కలిగిన ఉద్యోగిగా పేరున్నందున ఆయన సేవలను గుర్తించి తిరిగి అదేశాఖలో రిటైర్మెంట్ అనంతరం చెర్ల పాలెం సబ్ స్టేషన్ లో లైన్మెన్ గా విధులు అప్పగించడం గమన్హారం.గాయకుని సోమయకు ముగ్గురు కుమారులురామ్మూర్తి,శంకర్,చందర్, భార్య యాకలక్ష్మిఉన్నారు.సోమయ్య మరణ వార్త తెలుసుకొని మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ ,మాజీ సర్పంచ్ జలగం నరేందర్ గౌడ్ ,తొర్రూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టునాయక్ తదితరులు కుటుంబ సభ్యలను ఓదార్చిసానుభూతిని వ్యక్తం చేశారు.**గొప్ప గాయాకుని కోల్పోయాం..!!** ప్రముఖ జానపదకళాకారుడు,జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు..ఈ ప్రాంత ప్రజలకు కళాకారునిగా,విద్యుత్ శాఖ లైన్ మేన్ గా సోమయ్య అందరికీ సుపరిచితులు,ఓ గొప్ప జానపద గాయకుని కోల్పోవడం చాల బాధాకరమని ప్రముఖ జానపద కళాకారుడు జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు అన్నారు. సోమయ్య మరణ పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన టీయుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం....

● రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్





**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 22:** జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని, జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో జర్నలిస్టు లకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా సంపత్ కుమార్ ప్రారంభించారు. సంపత్ కుమార్ మాట్లాడు తూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈ మేరకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) కేస ముద్రం మండల నాయకులు, జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, గంట మహేందర్ రెడ్డి, దూదికట్ల రామాచారి, బండారు మధు, పిన్ని రాము, బనిశెట్టి వెంకటేష్, చలమల్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

# జాగృతి పోలీస్ కళా బృందంచే అమర వీర పోలీసుల స్మరణ ప్రదర్శన



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 22:** జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ నగర పోలీస్ కమీషనర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల అను సారం నర్సంపేట పట్టణంలో సిఐ రమణమూర్తి మరియు ఎస్సై అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది సందర్భంగా..నర్సంపేట పట్టణం బస్టాండ్ ఆవరణం లో మంగళ వారం సాయంత్రము 5:00 గంటల నుండి 6:30గంటల వరకు అమర పోలీసులను స్మరించుకుంటు, పాటల పాడుతూ,స్లోగన్ ఇస్తు, ప్రజలకి పోలీస్ యొక్క గొప్ప తనాలను వారు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట సీఐ రమణమూర్తి మాట్లాడుతూ..ప్రతి పోలీస్ మీకోసం మీ కుటుంబాల రక్షణ కోసం సమాజాల బాగు కోసం, అనుక్షణం రక్షకుడిగా కాపు కాస్తూ ఉంటాడని అలా కాపు కాసే పోలీసు ఎంతోమంది అమరులు అయినారని వారందరినీ ఈ సందర్భంగా స్మరించుకొవడం మన బాధ్యతని తెలియజేశారు, అనంతరం.ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజలు కొరకు పోలీస్ సమాజంలో రాత్రనక పగలనక లా అండ్ ఆర్డర్ ని కాపాడుతూ ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా అను నిత్యం తపించే నిజమైన రక్షకుడు పోలీస్ అని అలాంటి పోలీసులు ఎందరో వీర మరణం పొంది చరిత్రలో నిలిచారని వారిని తలచుకోవడం కనీసం మన బాధ్యతని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్,మరియు ప్రయాణికులు 250 మంది పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు

● అందుకున్న ఐలి, కర్ణాకర్






**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 22:** వరంగల్ జిల్లా నుండి గుంటూరు లో జరిగిన దక్షిణ రాష్ట్రాల ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రం వరంగల్ కు జిల్లా కు చెందిన రామప్ప జూనియర్ కాలేజ్ డైరక్టర్ ఐలి కర్ణాకర్ గౌడ్ అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కార్ అవార్డు ను లక్ష్మణ్ రావు, డాక్టర్ నాగయ్య చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కర్ణాకర్ మాట్లాడుతూ సంవత్సరానికి దక్షిణాది ప్రతిభవంతులైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో కృషి చేస్తున్నందుకు గాను, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటున్నానని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం లో తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు,జాతీయ మానవ హక్కుల కమిటీ చంద్రగిరి సునీల్ కుమార్,మిత్రులు కర్ణాకర్ ను శాలువా తో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ, కరోనా సమయం లో ప్రైవేటు టీచర్ల కు , లెక్చరర్లకు రామప్ప యాజమాన్యం చేసిన సహాయం ఎన్నడూ మరిచిపోలేమని,తనకు ఈ అవార్డు రావడం మిత్రునిగా చాలా గర్వంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.అంతే కాకుండా కరుణాకర్ బ్రిటన్ (లండన్ )లో ఉన్నత విద్య ను పూర్తి చేసుకుని సామాజిక ఉద్యోగం(సోషల్ వర్కర్)గా చేస్తున్న సమయంలోనే అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సోషల్ వర్క్ అవార్డు అందుకున్నారు.2016 నుండి వందలాది మంది విద్యార్థులను కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థతతో వివిధ శాఖలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే కాకుండా,వాళ్ళ సర్వతో ముఖోభావృద్ధికి తోడ్పడ్డారు అని అన్నారు.కార్యక్రమం లో చైర్మన్ తేజస్విని,ప్రిన్సిపాల్ తిరుపతి,జోనల్ మేనేజర్ పూర్ణ చందర్,కమల్, వినోద్,సతీష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం

- నర్సంపేట మున్సిపాలిటీలో మేం కలువం
- నాగులపల్లి గ్రామస్తులు



**తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్ 22:** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగులపల్లి గ్రామం నర్సంపేటలో విలీనం కావద్దని మాకు మునిసిపాలిటీ పాలన వద్దని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.నాగులర పల్లె పూర్తిగా వ్యవసాయ ఆధారితం పల్లె గ్రామం అని అక్కడ ఉన్న వారందరూ పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్న వ్యవసాయ కూలీలు,నిరక్షరాస్తులు, ఉన్నారుఅని ఏ సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకోవాలన్న నాలుగు కిలోమీటర్ల దూరంలో వచ్చి చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది మార్కెట్ దూరంగా ఉంటుంది ఉపాధి కూలీలు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మిగులుతారు కరువు పని 100 రోజుల పని పోతుంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మా గ్రామము నర్సంపేటలో విలీనం కావద్దని వినతిపత్రం కలెక్టర్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో బుర్రి సాగర్ బీఎస్పీ నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు శ్రీకాంత్ నర్సంపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తనుగుల రామచంద్రు నర్సంపేట మండల అధ్యక్షుడు గొర్రె రాములు తనుగుల దేవరాజ్ జిలకర యాకయ్య ముదిరాజ్ గొర్రె యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లల సమస్య పరిష్కరించిన గ్రామ యువకులు



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 22:** కేసముద్రం మండలంలోని మర్రితండా గ్రామపంచాయతీ లోని చెరువుముందు తండా నుండి మహబూబాబాద్ మహర్షి స్కూల్ చదువుతున్నా విద్యార్థుల కొరకు బేరువాడ నుండి బస్సు రావడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి రోడ్డు ఇరు వైపులా పెద్ద పెద్ద చెట్లతోటి ముండ్ల కంచెతో రోడ్డు మూసుకో గా బస్సు రాకపోకలకు అంతరాయం కలుగుతుండగా స్కూల్ బస్సు గత కొద్దిరోజులుగా రావట్లేదు పిల్లల సమస్యను గమనించిన గ్రామ యువకులు రోజర్ ట్రాక్టర్ తెచ్చి రోడ్డు ఇరువైపులా శుభ్రం చేసి చెట్లను తొలగించి మార్గం సరళం చేశారు ఈ కార్యక్రమాన్ని వంకుడోతూ తరుణ్ . గణేష్ సాలోమోను బసు సంతోష్ అభి అశోక్ గోపి పాల్గొనగా గ్రామస్తులు అభినందించగా స్కూల్ పిల్లలు ఆనందం వెలుబుచ్చారు.

# అడవి బిడ్డలకు ఆరాధ్యుడు "కొమురం భీమ్"

- ఘనంగా కొమురంభిమ్ జయంతి

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 22:** ఆదివాసీ అడవి బిడ్డలకు ఆరాధ్యుడు గా కొమురం భీం నిలిచడాని, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గుగ్లోతు బాలాజీ నాయక్.మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ కొనియాడారు.మంగళ వారం మండల కేంద్రంలో జరిగిన కొమురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి కొమురం భీమ్ చిత్ర పటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ,అడవి బిడ్డల హక్కుల కోసం పిడికిలేత్తిన వీరుడు కొమురం భీమ్ అని అలాంటి నాయకుని స్మరించుకోవడం మా అదృష్టంగాభావిస్తున్నామన్నారు."జల్ జంగల్ జమీన్"అంటూ ని నదించిన ధీరుడు ఆదివాసీల జీవితాల్లో వెలుగు నింపడానికి ప్రాణత్యాగం చేసిన గిరిజన నాయకుడని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి,దాసరి ప్రకాష్, పెరుమాండ్ల మల్లేశం,మదారి ప్రశాంత్, కత్తుల అశోక్,భాస్కర్, నరేష్,శ్రీను లింగన్న రాజు వెంకన్న మంగిలాల్ పాల్గొన్నారు.



## కెపాసిటర్లను ఉపయోగించాలి ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలి: డిఈఈ విజయ్ ...



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 22:** రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డి ఈ ఈ విజయ్ కోరారు. కెసముద్రం మండలంలోని అర్పణ పెల్లి గ్రామంలో వ్యవసాయ భూముల్లో మంగళవారం విద్యుత్ శాఖ డి ఈ ఈ గారి ఆధ్వర్యంలో పొలంబాట మరియు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించి రైతులతో కలిసి వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను పరిశీలించారు. కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అయ్యే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆటో మెటిక్ స్టార్టారు వాడడం వలన విద్యుత్ నియంత్రిక పాడయ్యే ప్రమాదం ఉందని తెలియచేశారు. విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన తీగలు వాడడం, ఇంట్లో మరియు బావుల దగ్గర ఎర్థింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగలని తీసుకొని వెలితే పివిసి పైప్స్ లను వాడాలని కోరారు.విద్యుత్ సమస్యలు ఉంటే సంప్రదించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏ డి ఈ .ఐలయ్య ,ఏఈ రాజు , ఎస్ ఎల్ ఐ పెద్దాపురం ఎల్ ఐ లు రవి, తిరుపతి రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

- పట్టించుకోని కార్యదర్శులు
- పర్యవేక్షణ లేని మండల పంచాయతీ అధికారులు



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 22:** భవిష్యత్ తరాలకోసం విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబూతున్నప్పటికీ అధికారుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణనే నర్సింహులపేట మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో గత కొన్ని రోజులుగా పట్టపగలే వెలుగుతున్న విధిలైట్లు కార్యాలయానికి అతి సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న హైమాస్క్ లైట్లు కొద్దీ రోజులుగా ఉదయం పూట కూడా వెలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతికా. నిత్యం ఏదో ఒక కాలనిలో లైట్లు వెలుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న, ఈ విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకపోయినప్పటికీ అధికారులు పట్టించుకొకపోగా, వారి పర్యవేక్షణ లేకపోవటం వల్ల సిబ్బంది కూడా సరిగా పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీధి దీపాలు పగలు కూడా వెలుగుతుండటంతో ప్రజా ధనం వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి లైట్లు, మోటార్లకు సంబంధించి ఇప్పటికే సుమారు రూ. లక్షల వరకు విద్యుత్ అధికారులకు బకాయి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత బకాయి పడ్డ అధికారులు మాత్రం విద్యుత్ పొదుపుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పదించి తగిన చర్యలు తీసుకోని, విద్యుత్తను పొదుపుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏడిఎంఎస్ సంస్థపై తప్పుడు ప్రచారం చేయకండి

- భారతదేశ వ్యాప్తంగా 1500 షోరూమ్‌లతో దూసుకుపోతున్న సంస్థ ..
- భారతదేశంలో 2 చోట్ల మ్యాన్ ఫ్యాక్టరింగ్ ప్లాంట్‌లు
- ఏడిఎంఎస్ డిస్ట్రిబ్యూటర్ జోడు యాకన్న



**తొలి అక్షరం/డోర్నకల్ /మరిపెడ, అక్టోబర్ 22:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏడిఎంఎస్ సంస్థపై కావాలని కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని వారిని సహించేదే లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏ డి ఎం ఎస్‌డిస్ట్రిబ్యూటర్ జోడు యాకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ ముందు సాగుతున్న ఎడిఎంఎస్ సంస్థ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ వాహనాలకు బెస్ట్ ఫేపెస్ట్‌వెహికల్ మరియు బెస్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అవార్డు అందుకుందని వారు గుర్తు చేశారు. ఇప్పటివరకు భారతదేశ వ్యాప్తంగా లక్ష 30 వేల వాహనాలను విక్రయించామని వారు తెలిపారు.మా సంస్థపై కొంతమంది గిట్టని వారు చేస్తున్న అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని ఎడిఎంఎస్ యాజమాన్యం తమ ఆరుగురిని చేర్పిస్తే బైక్ ఇస్తామనే మేము ఎక్కడ చెప్పలేదని మా కంపెనీలో అలాంటి వారు ఎవరైనా ఉంటే వారిని వెంటనే కంపెనీ నుంచి తొలగిస్తామని అన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో ఎన్నో లాభాలు

- కాంగ్రెస్ డోర్నకల్. యూత్.నాయకులు రేఖ అనిల్



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ అందించే పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ డోర్నకల్ యూత్ నాయకులు రేఖ అనిల్ అన్నారు. మంగళవారం ఆయన తొలి అక్షరంతో మాట్లాడుతూ. ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకొచ్చిందని, సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కాన్సెప్ట్ తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ప్రతి పేదవాడికి కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలు రేఖఅనిల్ వివరించారు. రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుబంధు, రైతు బీమా, లకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లయిన వారు, మరియు, మృతి చెందిన వారి, వివరాలు కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చు అని అన్నారు. గ్రామాల నుండి ఉపాధి కోసం పట్టణాలు హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకుని మెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది అన్నారు. ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని అయినా అన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

- పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే: జిల్లా ఎస్పీ





**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 22:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రు సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వొత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడ కుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చి పోకూడదని యస్.పి తెలియజేసారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహి ఒచ్చునట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ కమిటీలు

- కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు లేదు
- గ్రామసభల్లోనే ఇందిరమ్మ కమిటీ వేయాలి
- ఆందోళన చెందుతున్న ఎడ్జెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఏకపక్ష నిర్ణయాల వల్ల పంచాయతీ ఎన్నికల్లో ముప్పు తప్పదు







**తొలి అక్షరం/డోర్నకల్ /మరిపెడ, అక్టోబర్ 22:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు గ్రామసభల్లోనే ఇందిరమ్మ కమిటీలు వేయాలిఇస్తా రాజ్యాంగ వేసిన ఇందిరమ్మ కమిటీల వల్ల కొంతమంది గ్రామ కాంగ్రెస్ పార్టీ అసంతృప్త నాయకులు ఆందోళన చెందుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో కొంతమంది నాయకులు ఎవరిని అడగకుండా ఏకపక్ష ధోరణిలో వారికి నచ్చిన వారితో ఇందిరమ్మ కమిటీలు వేయడం కనీసం మిగతా వారికి తెలియకుండా వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం పట్ల మిగతా పార్టీ నాయకులు అలాగే ఎప్పటినుంచో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలు చాలా బాధ పడుతున్నారు ఇలా వారు తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల పార్టీకి చాలా నష్టం జరుగుతుంది అని వాపోతున్నారు ఇంత జరిగినా కూడా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితేనేమి నియోజకవర్గ ఎమ్మెల్యే అయితేనేమి కనీసం కార్యకర్తల గోడు పట్టించుకోవడం లేదు బహిరంగ సభలకి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లకి జనాలు కావలసి వచ్చినప్పుడు మా సహాయ సహకారాలు అడిగారు అప్పుడు మేము మా సాయశక్తుల కష్టపడి జనాలని తరలించి బహిరంగ సభలను విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కష్టపడ్డాం ఇంత చేసినా మాకు ఉపయోగం లేకుండా పోయిందిస్వార్థ రాజకీయల వల్ల సర్పంచ్ ఎన్నికల్లో చాలా నష్టం జరుగుతుంది విజయ్ కుమార్ డోర్నకల్ నియోజకవర్గం లో ఉన్న అన్ని మండలాల్లో గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి అని కొంతమంది నాయకులు వాపోతున్నారు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేయకుండా ఇలా ఏకపక్ష ధోరణితో కనుక పార్టీ నాయకులు అంతా మాదే పెత్తనం అన్నట్లు ఒకరిద్దరు ముందుకు పోతే రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అని బహిరంగంగానే హెచ్చరిస్తున్నారుగ్రామంలో ఇందిరమ్మ కమిటీల్లో వారు చెప్పింది వేదం పార్టీలో నాయకులు ముఖ్య కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి పార్టీ కొరకు పనిచేసి పార్టీని గెలిపించుకున్నారు ముఖ్యమైన నిర్ణయాలలో వారిని భాగస్వామ్యం చేయడం లేదు ఇందిరమ్మ కమిటీలలో వారిదే ఇష్టారాజ్యం ఈ కమిటీలలో వారికి దగ్గరగా అనుకూలంగా ఉన్న వారిని నియమించారు ఈలాంటి ఒంటెద్దు పోకడల వలన పార్టీలో సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకన్న యమ గాని లక్ష్మయ్య చెరుకూరి హరికృష్ణ అరవపల్లి బిక్షం రెంటాల బుచ్చి రాములు అరవపల్లి గోపమ్మ బత్తిని కృష్ణ శానం ఉపేందర్ గోపి రమేష్ మల్లెపంగా విజయ్ జగంటి వెంకట మల్లు తదితరులు ఉన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం...

- ఇద్దరికీ తీవ్ర గాయాలు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 22:** ఎదురెదురుగా బొలెరో స్కూటి ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు పాలైన సంఘటన నెల్లికుదురు మండలం ఆలేరుస్టేజ్ దగ్గర మంగళ వారం ఉదయం నెలకొంది. ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం. ఉదయం 7.గంటల కు ఆలేరు గ్రామానికి చెందిన కోరే హరీష్ అతని తండ్రి బీరయ్య లు ఇద్దరు వారి స్కూటీ మీద ఆలేరు స్టేజ్ నుండి ఆలేరు గ్రామానికి వెళ్తుండగా, ఆలేరు నుండి ఆలేరు స్టేజ్ వైపుకు వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు పని చేస్తున్న శ్రీ ఇంఫ్రా టెక్ కు చెందిన బొలెరో వాహనం నెంబర్ టిఎస్26 టీ ఏ 5925 ను బనవాసిజమదగ్ని వాహనాన్నిఅతి వేగముగా నడిపి ఆలేరు రైతు వేదిక దగ్గరలో ఎదురుగ వస్తున్న స్కూటీని రాంగ్ రూట్ లో వచ్చి డీ కొనగా హరీష్,బీరయ్యలకు త్రీవ్ర గాయాలు అయినవని,గాయపడిన ఇరువురిని చికిత్స కోసం మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. బీరయ్య పెద్ద కుమారుడు నవీన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లువెల్లడించారు.

## రాజగోపురంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**తొలి అక్షరం/పాపన్నపేట, అక్టోబర్ 22:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు రాజగోపురంలో అమ్మవారిని దర్శించుకుని,పలు మొక్కులు చెల్లించారు.అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాగా దుర్గమ్మ ఆలయం ముందు నుండి నీటి ప్రవాహం కొనసాగుతుంది.

## వరదలకు నష్టపోయిన భూములకు నష్టపరిహారం ఇవ్వాలి

- కోరుతూ ఎమ్మార్వో అగ్రికల్చర్ ఏవో ఆఫీస్ ముందు రైతుల ధర్నా





**తొలి అక్షరం/తిరుమలయపాలెం, అక్టోబర్ 22:** మండలంలో ఏటి పరివాహక ప్రాంతంలో హైదర్ సాయి పేట చిలక్కయ్యలపాడు అజ్మీర తండా రాకాసి తండా రామణతండా బిసి రాజుపల్లి పడమటి తండా రావిచెట్టు తండా వరదలతో నష్టపోయిన ఏటి పరివాహక ప్రాంతంలో రైతుల భూములకు ఇసుక మాటులు వేసి గుంటలు పడి వ్యవసాయానికి పనికి రాకుండా భూములు పోవడం జరిగింది. అందుకు పెద్ద ఎత్తున రైతులు నష్టపోయి ఆ రోజు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు కలెక్టర్ మరియు అధికారులు అందరూ కలిసి భూములకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు రైతులందరికీ భూములు పంట పండక నష్టపోయి నష్టపరిహారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ అగ్రికల్చర్ ఆఫీసులో చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాధుడు లేడని అందుకు నిరసనగా ఈరోజు తెలంగాణ రైతు సంఘం సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఇవ్వాలి నష్టపరిహారం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఏటి పైన అడ్డంగా డ్యామ్ కట్టిన ఫలితంగా రైతుల అందరి భూములు మునిగిపోయి ఇసుక మ్యాట్లేసి పెద్ద పెద్ద గుంటలు పడటం వల్ల తీవ్రంగా నష్టపోయారు ఈ యొక్క విషయంపై అధికారులు దృష్టికి వెళ్తే నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇంతవరకు నష్టపరి ఏ ఫోటో రైతులకు అన్యాయం చేయమని ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ లో మెమోరియన్ లో సమర్పించడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు ఏవో మాట్లాడుతూ రేపు ఆఫీస్ దగ్గర నష్టపోయిన రైతులందరికీ పేర్లు రాస్తామని హామీ ఇచ్చారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరావు రైతు సంఘం మండల నాయకుడు కొలిచలం స్వామి దేశీయ భానుచందర్



